
తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, ఫిబ్రవరి 23, 2026 | సంపుటి-2 సంచిక-65 పేజీలు-9

## నరకప్రాయంగా రహదారులు..!

- పునర్నిర్మాణం మరచిన పాలకులు, అధికారులు
- కేతకీ సంగమేశ్వర ఆలయానికి వచ్చే భక్తులకు తప్పని తిప్పలు
- మరమ్మతులతో సరిపెడుతున్న అధికారులు..
- గతం లో ఇబ్బంది పడ్డ గర్భిణి..
- క్షేమంగా బయట పడిన వైనం..

12





2

## నామినేటెడ్ పోస్టులు భర్తీ అయ్యేదెన్నడో ?

- వాయిదాల పర్వానికి చెక్ పడేనా ?
- ఆశావహుల్లో నిరాశ
- ఇప్పటికే అధిష్ఠానానికి చేరిన జాబితా
- పదవుల భర్తీ కోసం ఎదురుచూపులు

కాంగ్రెస్ పార్టీలో మరోసారి నామినేటెడ్ పదవుల భర్తీ అంశం చర్చకు వచ్చింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఢిల్లీలో హైకమాండ్ కు దీనిపై సీరియస్ గా సిఫారసు చేశారని, ఏఐసీసీ ఈ విషయంలో నిర్ణయం తీసుకునే అవకాశముందనే ప్రచారం జరుగుతున్నందున మరోసారి ఈ చర్చ మొదలైంది. ఉగాదిలోపే పదవులు భర్తీ చేయాలని మీనాక్షి నటరాజన్ కోరిన నేపథ్యంలో ఆశావహుల్లో మళ్లీ ఆశలు రేకెత్తుతున్నాయి. ప్రతీసారి ఇలాగే చర్చకు రావడం, మళ్లీ వాయిదా పడడం పరిపాటిగా మారింది. దీంతో ఈసారైనా పదవులు భర్తీ చేస్తారా.. లేదా అనే అసహనం పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఉంది. పార్టీ పదవులూ భర్తీ చేయకపోవడంతో వాటి విషయంలోనూ నిరీక్షణే నెలకొంది.

-సంగారెడ్డి,(సిరిన్యూస్)





## కష్టపడి ఇష్టంతో చదివితేనే ఉత్తమ ఫలితాలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- నిత్యావసరాలు నాణ్యత పాటించాలి
- చదువుకు దూరమైన విద్యార్థులకు కస్తూర్బా గాంధీ విద్యాలయాలు దోహదం..

10

### రామాయంపేట ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో
## వైద్యాధికారుల తనిఖీ

- అస్వస్థతకు గురైన విద్యార్థులకు చికిత్స....
- జిల్లా వైద్యాధికారి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం....

7



### గుమ్మడిదల మున్సిపాలిటీలో
## అభివృద్ధి ఎక్కడ?

- వార్డులో ప్రజల ఆవేదన
- గుమ్మడిదలను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని వార్డు ప్రజల విజ్ఞప్తి

11



## నూతన కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి..

3

- మౌలిక వసతుల కల్పిస్తాం..
- భారీగా నిధులు కేటాయించాలని అధికారులను ఆదేశించాం..
- మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీరు అందిస్తున్నాం..
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





# నామినేటెడ్ పోస్టులు భర్తీ అయ్యేదెన్నడో?


- వాయిదాల పర్వానికి చెక్ పడేనా ?
- ఆశావహుల్లో నిరాశ
- ఇప్పటికే అధిష్టానానికి చేరిన జాబితా
- పదవుల భర్తీ కోసం ఎదురుచూపులు


కాంగ్రెస్ పార్టీలో మరోసారి నామినేటెడ్ పదవుల భర్తీ అంశం చర్చకు వచ్చింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఢిల్లీలో హైకమాండ్ కు దీనిపై సీరియస్ గా సిఫారసు చేశారని, ఏఐసీసీ ఈ విషయంలో నిర్ణయం తీసుకునే అవకాశ ముందనే ప్రచారం జరుగుతున్నందున మరోసారి ఈ చర్చ మొదలైంది. ఉగాదిలోపే పదవులు భర్తీ చేయాలని మీనాక్షి నటరాజన్ కోరిన నేపథ్యంలో ఆశావహుల్లో మళ్లీ ఆశలు రేకెత్తుతున్నాయి. ప్రతీసారి ఇలాగే చర్చకు రావడం, మళ్లీ వాయిదా పడడం పరిపాటిగా మారింది. దీంతో ఈసారైనా పదవులు భర్తీ చేస్తారా.. లేదా అనే అసహనం పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఉంది. పార్టీ పదవులూ భర్తీ చేయకపోవడంతో వాటి విషయంలోనూ నిరీక్షణే నెలకొంది.

-సంగారెడ్డి (సిరిన్యూస్)

### వాయిదాలకు తెర పడేనా ?

ఉమ్మడి మెదక్ జిల్లాలో పది నియోజకవర్గాల్లో కేవలం మూడు నియోజకవర్గాల్లో మాత్రమే కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం వహిస్తోంది. మిగతా ఏడు స్థానాల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. పార్లమెంట్ పరిధిలో సైతం జహీరాబాద్ కాంగ్రెస్, మెదక్ బీజేపీ గెలుపొందిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఉమ్మడి జిల్లాలో మాత్రం మెజార్టీ ప్రాతినిధ్యం లేక జిల్లా అనేక అంశాల్లో వెనుకబడిపోతోందన్న ఆవేదన హస్తం పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో నామినేట్ పదవుల్లో అవకాశం దక్కలేదు. దీంతో పార్టీ నేతలు, కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంది. ఇప్పటికైనా నామినేటెడ్ తో పాటు పార్టీ పోస్టులు భర్తీ చేసి జిల్లాలో కాంగ్రెస్ అభివృద్ధికి తోడ్పాటునందించాలన్న అభిప్రాయం హస్తం నేతల్లో వ్యక్తమవుతోంది.





### ఇప్పటికే జాబితా అందజేత...

నామినేటెడ్ పదవులకు సంబంధించి ఉమ్మడి జిల్లా నుంచి పలువురి పేర్లతో డీసీసీ నుంచి టీపీసీసీకి ఇదివరకే జాబితా వెళ్లినట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవులు కావాలని పలువురు కోరుతున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, దేవాదాయ శాఖ చైర్మన్ పదవులతో పాటు పలు పదవులను భర్తీ చేయాల్సిన అవసరముంది. సర్పంచ్ ఎన్నికల కంటే ముందు జిల్లాల్లో డీసీసీ అధ్యక్షులను పార్టీ నియమించింది. జిల్లా కమిటీలో ఇతర పదవులను భర్తీ చేయలేదు. మండల, పట్టణ కమిటీలు వేయలేదు. వీటికి సంబంధించి సమావేశాలు నిర్వహించి పలువురి పేర్లను సేకరించి అధిష్టానానికి పంపించారు. ఇక అప్పుడు, ఇప్పుడు నియామకమంటూ దాటవేస్తూ వస్తున్నారు. ఇలా ఆలస్యమవుతుండటంతో పార్టీ కార్య కర్తల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంది. ఇకనైనా పదవులు భర్తీ చేయాలని వారు కోరుతున్నారు.





## నూతన కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి !

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్ పూర్, ఫిబ్రవరి 22, (సిరి న్యూస్) :** అమీన్ పూర్ జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలోని ప్రైడ్ పార్క్ కాలనీ లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆదివారం పటాన్చెరు ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సంస్కరణలలో భాగంగా ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసిలో విలీనం కావడం జరిగిందని తెలిపారు, నూతనంగ ఏర్పడిన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతగా నిధులు కేటాయిస్తున్నామని కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వెంటనే నిధులు కేటాయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన జనాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృష్ణ, ఉపేందర్ రెడ్డి, గోపాల్, తలారి రాములు, అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆలయాల నిర్మాణాలకు భూమి పూజ

- నిర్వహించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి





**అమీన్ పూర్, ఫిబ్రవరి 22, (సిరి న్యూస్) :** అమీన్ పూర్ జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలోని గండిగూడెం కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శివ పంచాయతం రామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణాలకు ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని.. ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అని పటాన్ చేరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలను బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, నగేష్, శ్రీకాంత్, ఉపేందర్, కృష్ణ, రాములు, గోపాల్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణంతో ప్రశాంత వాతావరణం

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి



**గుమ్మడిదల, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** గ్రామాల్లో ఆలయాల నిర్మాణం సామాజిక ఐక్యతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి దోహదపడుతుందని కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామాన్ని సందర్శించిన ఆయన ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. గ్రామ ప్రజల సహకారంతో చేపడుతున్న ఈ కార్యక్రమం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా, గ్రామ ప్రజలను ఒకే తాటిపైకి తీసుకువచ్చే ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. పండుగలు, సామూహిక కార్యక్రమాలు, ధార్మిక వేడుకలు ఆలయాల ద్వారా నిర్వహించబడితే గ్రామంలో ఐక్యత, సఖ్యత పెరుగుతాయని అన్నారు. యువత కూడా ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఎదురైనా ఆలయానికి వెళ్లి ప్రశాంతంగా ఆలోచిస్తే సమస్యలకు పరిష్కార మార్గం కనబడుతుందని ఆయన చెప్పారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, విశాల్ గౌడ్, భార్గవాచారి, ముదిరాజ్ సంఘం సభ్యులు, కొత్తపల్లి మాజీ సర్పంచ్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

- శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శివాజీ విగ్రహ ఏర్పాటు భూమిపూజ



**జిన్నారం ఫిబ్రవరి 22 (సిరి న్యూస్) :** జిన్నారం మున్సిపాలిటీలోని ఊట్ల గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కోసం ఆదివారం శివాజీ యూత్ ఆధ్వర్యంలో భూమి పూజా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ కౌన్సిలర్ బత్తుల మహేష్ మాజీ సర్పంచ్ కొరివి ఆంజనేయులు, గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ లు మాజీ వార్డ్ మెంబర్లు యువజన సంఘాలు యువకులు పాల్గొనడం జరిగింది.

## వైభవంగా శివపార్వతుల దివ్య కళ్యాణం



**మునిపల్లి, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ మగుదుంపల్లి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన శివపార్వతుల దివ్య కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం అనంతరం కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మంగళ వాద్యాల నడుమ జరిగిన కళ్యాణోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.వేద మంత్రోచ్చారణల మధ్య పూజారులు శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.కళ్యాణోత్సవం పూర్తయ్యాక భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది.

## ఆడబిడ్డ పెళ్ళికి చేయూత



**రాయికోడ్, ఫిబ్రవరి 22(సిరిన్యూస్ ):** రాయికోడ్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ప్రతి ఆడబిడ్డ పెళ్ళికి తన వంతు చేయూతగా 10.000 రూపాయలు అందజేస్తానని సర్పంచ్ తులసి హన్మంతు ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచారు. ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సర్పంచ్ పుర్ర తులసి హన్మంతు ఆదివారం ప్రారభించారు. ఇందులో భాగంగా ధన్నారం సత్యమ్మ అంబయ్య దంపతుల కుమార్తె సోనీ వివాహ మహోత్సవానికి వారు హాజరై మొదటి కానుకగా రూపాయలు 10,000/-చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుర్ర తులసి హన్మంతు మాట్లాడుతూ తమ గ్రామ ఆడబిడ్డలు ఆనందంగా ఉండాలని, వారి తల్లిదండ్రులకు వివాహ సమయంలో మా వంతు చిన్న సహాయం అందించాలని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. నూతన వధూవరులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో ఉపసర్పంచ్ మంగలి భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శివంపేట ఫిబ్రవరి 22 ( సిరి న్యూస్ ):** శివ్వంపేట మండలం దొంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2008-09 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఎంతో ఆత్మీయతతో, ఆనందోత్సాహాలతో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సమావేశమయ్యారు. సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, మధురానుభూతులను పంచుకున్నారు.17 సంవత్సరాలు గడిచిన తర్వాత ఒకేచోట కలుసుకోవడం అందరికీ ప్రత్యేక అనుభూతిని కలిగించింది. విద్యార్థి దశలో జరిగిన సంఘటనలు, తరగతి గదుల్లో జరిగిన సరదా క్షణాలు, ఉపాధ్యాయుల సూచనలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలుఅన్నీ మళ్లీ కళ్లముందు ప్రత్యక్షమైనట్లు అనిపించాయని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు మధుసూదన్, సోమశేఖర్, బిక్షపతి, శ్రీనివాస్, సౌభాగ్య, కృష్ణవేణి, ప్రమీలలు హాజరై పూర్వ విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థుల అభివృద్ధి పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, జీవితంలో క్రమశిక్షణ, కృషి, సమయపాలన ఎంతో ముఖ్యమని సూచించారు. పూర్వ విద్యార్థులు కూడా తమ ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేస్తూ, వారి మార్గదర్శకతే తమ విజయాలకు పునాది అని పేర్కొన్నారు.సమ్మేళనం సందర్భంగా పరిచయ కార్యక్రమం, అనుభవాల పంచుకోవడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కొందరు తమ విద్యార్థి దశలోని ఫోటోలు ప్రదర్శించి అందరినీ ఆనందంలో ముంచేశారు. పరస్పర సహకారంతో భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు చేపట్టాలనినిర్ణయించుకున్నారు. గ్రామ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం అందించేందుకు సిద్ధమని తెలిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనం పాత బంధాలను మరింత బలపరచడమే కాకుండా, కొత్త ఉత్సాహాన్ని నింపింది. చివరగా సమూహ ఫోటోలు తీసుకుంటూ, ఇలాంటి సమావేశాలు తరచుగా నిర్వహించాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని ముగించారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**వెల్దుర్తి, ఫిబ్రవరి 22, (సిరి న్యూస్ ):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఆదివారం కలెక్టర్ వెల్దుర్తి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు రిజిస్టర్లు పరిశీలించి వైద్య సేవలపై ఆరా తీశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. బీపి, షుగర్, వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రతి నెలా ఉచితంగా మందులను పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని వారికి తెలియజేయాలన్నారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని వారికి తెలియజేయాలన్నారు. ఆసుపత్రి ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ !

- ఆవు, దూడతో అడుగుపెట్టిన చైర్మన్ బొంది రజని రాఘవేందర్ గౌడ్





**తూప్రాన్ ఫిబ్రవరి 22 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన బొంది రజిని రాఘవేందర్ గౌడ్ చైర్మన్ తో పాటుగా మున్సిపల్ నూతన పాలకవర్గం పదవి బాధ్యతలు చేపట్టారు ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో 1వ వార్డులో పోటీ చేసి విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించినా బొంది రజిని రాఘవేందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి పాలకవర్గానికి ఆదివారం రోజున ఉదయం 6 గంటలకు మంచి శుభ ముహూర్తమున మున్సిపల్ కార్యాలయం లోనికి వచ్చిన పాలకవర్గం సభ్యులకు అధికారులు స్వాగతం పలుకుతూ తూప్రాన్ కు చెందిన వేద పండితులు సలాక రాజు పంతులు సలాక ఆత్రేయ శర్మ కార్యాలయంలో సాంప్రదాయ పద్ధతిగా మొదటి పూజ గోమాతను పూజించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వదించారు కార్యక్రమంలో కమిషనర్ గణేష్ రెడ్డి మున్సిపల్ తొలి మాజీ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి 11వ వార్డు మాజీ కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడ్ పాలకవర్గ సభ్యులు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 389 వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమం



**తూప్రాన్ ఫిబ్రవరి 22 సిరి న్యూస్:** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ఆదివారం రోజు 389 వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఎనిమిదవ వార్డులోని న్యూ హోమునాపూర్ తండాలో నిర్వహించారు బీటీ రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి వాహనదారులకు ఇబ్బందిగా మారి ప్రమాదాలు జరగకుండా ముళ్ల పొదలను తొలగించడంతోపాటు చెత్తాచెదారాన్ని చీపుర్లతో ఊడ్చి శుభ్రపరిచారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ఉప సర్పంచ్ స్వామి వార్డు సభ్యులు యువత పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలంలోని ప్రతి గ్రామంలో నీటి సమస్య లేకుండా కృషి చేస్తా

- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.!!

**శివంపేట్ ఫిబ్రవరి 22 ( సిరి న్యూస్ ):** శివ్వంపేట మండల కేంద్రంలోని మొన్న గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగిన సందర్భంగా హామీ మేరకు 11వ.వార్డులో ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, వారి సొంత నిధుల నుండి బోరుబావి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య వార్డు సభ్యులు రెడ్డిపల్లి స్వరూప అశోక్,ముయ్యడ్డి ముత్యాలు పెద్దగోని శ్రీనివాస్ గౌడ్ షేర్పల్లి నరేష్,కొవ్వూరి యాదగిరి, పెద్దకోళ్ల విక్రం,మాజీ వార్డు సభ్యులు, వంజరి కొండల్, కొవ్వూరి వెంకటేష్,ముయ్యడ్డి సింహం,పంబలా సంతోష్, కుంట రాజు,సీనియర్ నాయకులు,బాసంపల్లి రామా గౌడ్,దడువై అశోక్, దొడ్ల అశోక్,బాసంపల్లి సుదర్శన్ గౌడ్, వరగంటి రమేష్ గుప్త,రాజీపేట శేఖర్,గడిగూడెపు నాగరాజు,వడ్ల ప్రభాకర్ చారి, క దిర్, లాస ్కర్ గొండ స్వామి, పూల య గారి నాగరాజు పత్రాల త్రినేష్,వజ్జ హరి,వజ్జ శామ్,కుంట లింగం, కుంట మైసయ్య,చింతకింది శంకర్,చింతకింది బిక్షపత్తి,కర్రే నర్సింలు,పెద్ద కొల్లా నర్సింలు, పెద్దకొల్లా ప్రవీణ్,చింత కింది పోచయ్య,కర్రే రాజు,రెడ్డి పల్లి పోచయ్య,కిచనోలా పోచం, బోరంపేట దుర్గయ్య,పెద్దకొల్లా ప్రశాంత్,పెద్ద కోళ్ల అనిల్,కర్రే కృష్ణ,చింత కింది దసరాత్,కర్రే రవి,చింతకింది నర్సింలు,కుంట భారత్,కుంట గణేష్,పెద్ద కోలా నవీన్,పెద్ద కోలా జగదీష్,పెద్ద కోలా నవీన్,పెద్దకోలా రాజు, చింతకింది సాయిలు,కర్రే నవీన్,పెద్ద ఎత్తున పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు,కాలనీ వాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# లారీని ఢీకొన్న ఆర్టీసి లగ్జరీ బస్సు

- సుక్షితంగా బయటపడిన ప్రయాణికులు
- తీవ్రంగా గాయపడిన ఆర్టీసి బస్సు డ్రైవర్
- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఔటర్ రింగురోడ్డుపై ఘటన




**ఫిబ్రవరి 22 ( సిరి న్యూస్):** ఆర్టీసీ బస్సు లారీని ఢీకొట్టిన సంఘటన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఔటర్ రింగురోడ్డుపై చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే కరీంనగర్ డిపో 2 కు చెందిన ఆర్టీసి లక్షరీ బస్సు కరీంనగర్ నుంచి హైదరాబాద్ వెళుతున్న క్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఔటర్ రింగ్ రోడ్డు పైకి రాగానే గోదావరిఖని నుంచి హైదరాబాద్ కు బొగ్గు లోడ్‌తో వెళుతున్న లారీని వెనకాల నుంచి ఢీకొట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 15 ముంది ప్రయాణికులు సురక్షితంగా బయట పడగా, ఆర్టీసి బస్సు డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఆర్టీసి బస్సు ముందు భాగం పూర్తిగా దెబ్బతినడంతో అందులో ఇరుక్కున్న బస్సు డ్రైవర్ ను ప్రయాణికుల సహాయంతో స్టీరింగ్ పైకిలేపి అతికష్టం మీద బయటకు తీశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బస్సు డ్రైవర్ ను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో గజ్వేల్ ఎరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడికి చేరుకున్న కరీంనగర్ బస్ డిపో 2 సిబ్బంది బస్సు ప్రమాద స్థలాన్ని పరిశీలించి ఘటనపై లారీ డ్రైవర్ ను ఆరా తీశారు.









# ఉత్తమ రీజియన్ కార్యదర్శిగా టి శేషాచారి

- లయన్స్ క్లబ్ రామాయంపేట కు అవార్డుల పంట...
- రాజశేఖర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్ కు ఉత్తమ అవార్డులు...
- 36 సంవత్సరాలుగా ఆర్తులకు సేవలందిస్తున్న వైనం...

**రామాయంపేట, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** సేవయే పరమావధిగా 1990లో లయన్స్ క్లబ్ రామాయంపేట స్థాపించబడి నిరంతరాయంగా 36 సంవత్సరాల నుండి ఆర్తులకు తమదైన శైలిలో సేవలందిస్తు వస్తుంది, కాగా శనివారం సాయంత్రం సికింద్రాబాద్లోని లయన్స్ భవన్ లో జరిగిన "ఎంపవర్ అవార్డుల ప్రధానోత్సవం "లో ఎక్సలెంట్ రక్తదాన శిబిరంల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణకు చెట్ల ను నాటడం ఆరోగ్య శిబిరంలో నిర్వహణ ఉచిత మధుమేహ వ్యాధి నిర్మూలనకు కృషి, అలాగే ఉత్తమ పత్రికా సంబంధాలకు గాను ఐదు ఉత్తమ అవార్డులను 2024-2025 సంవత్సరపు లయన్స్ జిల్లా 320-డి గవర్నర్ లయన్ నగేష్ పంపాటి రామాయంపేట క్లబ్ కార్యదర్శి లయన్ పోడేండ్ల లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి లకు ప్రధానం చేయడం జరిగింది. గడచిన సంవత్సరంలో లైన్స్ క్లబ్ రామాయంపేట ఉత్తమ సేవలను నిర్వహించడానికి కృషి చేసిన లయన్ పోడేండ్ల లక్ష్మణ్ యాదవ్ కు ఎక్సెలెంట్ కార్యదర్శి గా రక్త అవయవ దానాలకు అవగాహనకు విశేష కృషి కల్పినందుకు లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డికి ఎక్సలెంట్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ, రీజియన్ లో వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణకు కృషిచేసిన టి.శేష చారి కి ఉత్తమ రీజియన్ కార్యదర్శిగా వ్యక్తిగత అవార్డులను అందజేయడం జరిగింది. లయన్స్ పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ రామాయంపేట పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్నలను పొందడం జరుగుతుందని అలాగే సభ్యులందరూ కూడా సేవా తత్పరత గుణంతో ఆర్తులకు సేవలందించడం జరుగుతుందని కొనియాడారు. లయన్ ఏ.అమర్నాథ్ రావు, లయన్ ఎం. విజయలక్ష్మి లయన్ డి.నరసింహారాజు లతోపాటు ఫాస్ట్ గవర్నర్లు సి.హెచ్ ప్రకాశరావు ఎస్.ఎస్ శ్యామ్ కుమార్, జి.ఆర్ సూర్య రాజ్, ఓబుల్ రెడ్డి, లతోపాటు జిల్లాలోని పలువురు లయన్స్ నాయకులు పాల్గొని రామాయంపేట సేవలను అభినందించారు.




# అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**పాపన్నపేట్ ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయం ఆదివారం రోజు భక్తులతో కిటకిటలాడింది, మహాశివరాత్రి అనంతరం ఆదివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారి దర్శించుకున్నారు. అర్చకులు అమ్మవారికి ఉదయం పంచామృతలతో, వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా పూజలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో వీరేశం తెలిపారు, ఉదయం నుండి తమ సిబ్బంది వచ్చిన భక్తులకు అనుకూలంగా అన్ని ఏర్పాట్లలో ఉన్నామని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పోలీస్ సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేశామని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



## రామాయంపేట ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో

# వైద్యాధికారుల తనిఖీ...

- అస్వస్థతకు గురైన విద్యార్థులకు చికిత్స....
- జిల్లా వైద్యాధికారి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం....




**రామాయంపేట, ఫిబ్రవరి 21 (సిరి న్యూస్) :** రామాయంపేటలోని ప్రభుత్వ ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను మెదక్ జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అనిల ఆదివారం సందర్శించారు..శనివారం ఉదయం రాగిజావ తాగిన ఆరుగురు విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం అందడంతోఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం ఆమె ఈ తనిఖీలు చేపట్టారు.హాస్టల్‌ను సందర్శించిన వైద్య బృందం, అస్వస్థతకు గురైన ఆరుగురు విద్యార్థులకు అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థులందరూ కోలుకున్నారని, ఎటువంటి ప్రమాదం లేదని డాక్టర్ అనిల స్పష్టం చేశారు. మిగిలిన విద్యార్థులకు కూడా సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు.

**పరిసరాల పరిశీలన - ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటుకు సూచన**

ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలు, వంటగది, తాగునీటి సౌకర్యాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేసి, పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. హాస్టల్‌లో ప్రస్తుతం ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన అధికారులు, విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా వెంటనే ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవాలని హాస్టల్ నిర్వాహకులకు సూచించారు. తనిఖీ కార్యక్రమంతో పాటు వైద్య సేవలలో ఎంపీహెచ్ఈఓ వెంకటేశ్వరరావు, సీహెచ్ఓ కొండయ్య, ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువులో మునిగి రైతు మృతి



**తూప్రాన్ ఫిబ్రవరి 22 సిరి న్యూస్ :** తూప్రా న్ మండలం ఇమాంపూర్ గ్రామానికి చెందిన రైతు అల్లాడి శంకర్ అతడి భార్య అల్లాడి లావణ్య ఇద్దరు కలిసి శనివారం రోజు నాడు వ్యవసాయ పొలంలో యూరియా గులకలు మందులు సాయంత్రం వరకు చల్లి లావణ్య ఇంటికి రాగా శంకర్ పక్కనే ఉన్న తుమ్మల చెరువులో స్నానానికి వెళ్ళినాడని రాత్రి అయిన తిరిగి రాకపోవడంతో లావణ్య తో పాటు కుమారుడు వెళ్లి చెరువు కట్ట పైన చూడగా తను వదిలేసిన బట్టలు చెరువు కట్టపైన కనిపించడంతో భయపడుతూ ఇంటికి వచ్చి కుల పెద్దలకు చెప్పగా ఆదివారం రోజు ఉదయం ఏడు గంటల సమయంలో కుల పెద్దలు గ్రామస్తులతో వెళ్లి చూడగా చెరువులో శవమై కనిపించగా చెరువులో ఉన్న నాచు చుట్టుకుని నీటిలో మునిగి చనిపోవడం జరిగిందని తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో శంకర్ భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టిన తూప్రాన్ ఎస్ఐ గంగరాజు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.




# జ్యోతిర్లింగం క్షేత్రం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- వేద మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి విగ్రహం, ధ్వజస్తంభ ప్రతి ష్ఠాపన..

**జిన్నారం : పిబ్రవరి 22( సిరి న్యూస్ ):** జిన్నారం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ జీవనజ్యోతి జ్యోతిర్లింగం దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు..అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం పెం పొందించేలా నూతన ఆలయాలు నిర్మిం చడం హర్షించదగ్గ విషయం అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో 200లపైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు.. జీవనజ్యోతి జ్యోతిర్లింగం దేవాలయానికి గతంలోనే 16 లక్షల రూపాయల విరాళం అందించడం జరిగిందని.. భవిష్యత్తులోనూ సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. దేవాలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శివ భక్తుల విజ్ఞప్తి మేరకు ఆలయం పరిధిలో సన్నిధానం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల చైర్మన్ నక్కిర్తి జనార్దన్ వైస్ చైర్మన్ ప్రతాపరెడ్డి మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్ జిన్నారం మండల కౌన్సిలర్లు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు జిన్నారం మండల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఐ కాలనీ పార్కులో హైమాస్ట్ లైట్ల ప్రారంభం



- అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి

**అమీన్ పూర్, ఫిబ్రవరి 22, (సిరి న్యూస్) :** అమీన్ పూర్ జిహెచ్ఎంసి డివిజన్ సర్కిల్ లోని బీరంగూడ పరిధిలో గల ఎన్ఆర్ఐ కాలనీలో ఉన్న పార్కులో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆయన ప్రారంభించారు. పార్కులో సరైన వెలుతురు సౌకర్యం కల్పించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ప్రజల సేవే లక్ష్యంగ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తానని ప్రభుత్వ నిధులే కాకుండా తనకు చేతనైనంత స్వంత నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, తన ప్రజలకు ఎప్పుడు ఏ అవసరమొచ్చిన ముందుండి తీరుస్తానని శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, రమేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి , చుక్క రెడ్డి, రాము, మల్ల రావ్ , శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ యాదవ్, యదుల్ , మస్తాన్ నాయుడు , పట్టణ కాంగ్రెస్ నాయకులు, మరియు ,యన్ ఆర్ ఐ, కాలనీ ప్రెసిడెంట్ బస్వ రాజ్, వారి కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు కార్పెట్ల పంపిణీ



**గుమ్మడిదల, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** మండల పరిధిలోని కానుకుంట గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కార్పెట్లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గద్యం యాదగిరి ప్రసాద్ తన సొంత నిధులతో కార్పెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారులకు సౌకర్యాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తరగతి గదుల్లో నేలపై కూర్చొని చదువుతున్న విద్యార్థులకు కార్పెట్లు ఉపయోగపడతాయని, దీని ద్వారా వారికి శుభ్రమైన వాతావరణం, సౌకర్యవంతమైన కూర్చోవడానికి అవకాశం లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు సుఖంగా కూర్చుంటే చదువుపై మరింత దృష్టి కేంద్రీకరించగలరని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రారెడ్డి మాట్లాడుతూ, “విద్యార్థుల అవసరాన్ని గుర్తించి కార్పెట్లు అందజేయడం అభినందనీయం. ఇవి తరగతి గదుల్లో విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి” అని తెలిపారు. ఉపాధ్యాయులు రాములు, ఆరోగ్య మేరి, ఉషలు కూడా దాతృత్వాన్ని ప్రశంసించారు.

# లకడారం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, పిబ్రవరి 22, (సిరి న్యూస్):** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధి లోని లాక్దారం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం లక్దారం గ్రామంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు అత్యంత సహజమని, అంతిమంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అతి త్వరలోనే గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో పార్టీ పటిష్టత కు ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఇస్నాపూర్ మున్సిపల్ పాలక మండలి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పటాన్ చెరు మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మోటె సుమలత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, రాములు గౌడ్, మోటె కృష్ణ, నాయకులు, పాల్గొన్నారు.



# గంజాయి తరలించే వ్యక్తి అరెస్ట్




**పటాన్ చెరు, పిబ్రవరి 22, (సిరి న్యూస్):** అక్రమంగా బస్సులో గంజాయిను తరలిస్తున్న ఒక వ్యక్తి ని అరెస్ట్ చేసినట్లు పటాన్ చెరు ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి తెలిపారు. ఆదివారం నాడు మెరూన్ కలర్ బ్యాగ్ లో ఎండు గంజాయిని హైదరాబాద్ నుండి పటాన్ చెరు బస్ స్టాండ్ కు మధ్యాహ్నం 3.00 గంటల సమయంలో గంజాయి సంచి తో వస్తున్నాడనే నమ్మదగిన సమాచారము మేరకు స్థానిక ఎస్ ఐ విద్యాచరణ్ రెడ్డి తన సిబ్బందితో బస్ స్టాండ్ వద్ద మాటు వేసి నిఘా పెట్టారని చెప్పారు. అనుమానం వచ్చిన వ్యక్తిని పట్టుకొని విచారించగా తడబాటు తో తన పేరు చిత్తరంజన్ మండల్ అని వయస్సు 61 సం!!లు, నివాసం బెజంగి వాడ గ్రామం, మల్కానిగిరి జిల్లా ఒడిస్సా రాష్ట్రం అని చెప్పాడు. తన గ్రామానికి దగ్గరలో ఉన్న గుట్టల పైకి పోయి ఒక వ్యక్తి వద్ద తక్కువ ధరకు ఎండు గంజాయిని కొని, తెలంగాణలో ఎక్కువ ధరకు అమ్మవచ్చని అనుకోని రెండు కిలోల ఎండు గంజాయి కొని తన మెరూన్ కలర్ బాక్ బ్యాక్ లో బట్టల మధ్యలో సీక్రెట్ ఉంచుకొని ఇక్కడకు తీసుక వచ్చినట్లు చెప్పారు. ఆ వ్యక్తి వద్ద రెండు కిలోల ఎండు గంజాయిని, ఒక సెల్ ఫోన్ ను స్వాదీన పర్చు కొని ఎస్ ఐ విద్యా చరణ్ పిర్యాదు మేరకు మరొక ఎస్ ఐ మహేశ్వర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కేసు లో బాగంగా పట్టుబడిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నట్లు సీ ఐ వినాయక రెడ్డి తెలిపారు.





## గుమ్మడిదల మున్సిపాలిటీలో
# అభివృద్ధి ఎక్కడ?

- వార్డులో ప్రజల ఆవేదన
- గుమ్మడిదలను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని వార్డు ప్రజల విజ్ఞప్తి



**గుమ్మడిదల, ఫిబ్రవరి 22( సిరి న్యూస్ ):** గుమ్మడిదల నూతన మున్సిపాలిటీగా అవతరించిన తరువాత ప్రజలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు జరగకపోవడం పట్ల ఆయా వార్డుల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మినహా, మున్సిపాలిటీగా ఏర్పడిన తరువాత గణనీయమైన మార్పులు చోటుచేసుకోలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇటీవల నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించే దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గత ఏడాది కాలంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలు యథాతథంగా కొనసాగుతుండటంతో ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**"ఎక్కడి వేసిన గొంగళి అక్కడే"**
**ఎక్కడి వేసిన గొంగళి అక్కడే**

అన్న చందంగా సమస్యలు పేరుకుపోయాయని స్థానికులు అంటున్నారు. ప్రస్తుతం వార్డుల్లో ప్రధానంగా మంచినీటి కొరత, వీధి దీపాల లోపం, సిసి రోడ్ల నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వంటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మున్సిపాలిటీ అధికారులు పర్యవేక్షణకే పరిమితమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి, ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిలర్లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా కృషి చేసి, గుమ్మడిదలను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అభివృద్ధి దిశగా స్పష్టమైన చర్యలు తీసుకుంటేనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని వార్డులలోని ప్రజలు కోరుకుంటున్నారు.

## రాంనగర్ కాలనీలో
# నీటి సమస్య పరిష్కారం

- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్



**గుమ్మడిదల, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్ ):** గుమ్మడిదల మున్సిపాలిటీలో 11 (రాంనగర్) వార్డులో గత కొన్ని రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఇటీవల ఎన్నికైన వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్య తీవ్రతను తెలుసుకున్న చైర్మన్ స్వయంగా ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. నీటి సరఫరా లోపానికి కారణాలను అధికారులు ద్వారా తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలనీలో తాగునీటి కొరతను నివారించేందుకు కొత్త బోరు మోటారు ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించారు. ఈ చర్యతో కాలనీవాసులకు ఉపశమనం కలిగింది. ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా స్పందించడం జరిగినందునా చైర్మన్ ను అభినందించారు. మున్సిపాలిటీలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తామని, మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని చైర్మన్ కుమార్ గౌడ్ తెలిపారు.

# దశల వారీగా ప్రకృతి నివాసంలో సమస్యల పరిష్కారం

- గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్





**గుమ్మడిదల, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్ ):** దశలవారీగా పకృతి నివాస్ లో నెలకొన్న సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తామని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని అన్నారం పకృతి నివాస్ లో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్స్ కు కమిటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పకృతి నివాస్ కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్య, డ్రైనేజ్, రోడ్ల సమస్యలను కాలనీ తరపున ఎన్నుకోబడిన కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేసి దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికలు వచ్చిన సందర్భాలలో మాత్రమే రాజకీయాలను వాడాలని ఎన్నికలు పూర్తయిన తర్వాత రాజకీయాలను పక్కన పెట్టి అభివృద్ధి కోసం ప్రణాళికతో ముందుకు పోవాలని ఆయన కోరారు. వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజల ముందుకు వచ్చామని గుమ్మడిదల మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు మురళి, కిషన్, తుపాకుల రాధిక రాజు, నిర్మలవేణుగోపాల్, యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, రుక్మారెడ్డి, నరహరి, కాలనీ కమిటీ సభ్యులు సంతోష్, పీవీ రాంరెడ్డి, వెంకటరామిరెడ్డి, సరితారెడ్డి, వీణ శెట్టి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల పదవి బాధ్యతలు

- మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి



**గుమ్మడిదల, ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** గుమ్మడిదల మున్సిపల్ లో నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ పదవి బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు గుమ్మడిదల మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23వ తేదీ నాడు గుమ్మడిదల మున్సిపాలిటీలో ఎన్నుకోబడిన కౌన్సిలర్లు అందరి చేత పదవీ బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి పఠాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరవుతున్నారని మున్సిపల్ పరిధిలోని, మండలంలోని కార్యకర్తలు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి కార్యాలయంలో ఉదయం 9 గంటల వరకు అందరు హాజరు కావాలని ఆయన కోరారు.

# ఘనంగా మౌలానఅబుల్ కలాం అజాద్ వర్ధంతి

- హిందూ ముస్లింల ఐక్యత కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి. అబుల్ కలాం ఆజాద్
- మెదక్ పురపాలక అధ్యక్షురాలు కానుగు రాధిక....



**ఫిబ్రవరి 22(సిరిన్యూస్):** హిందూ ముస్లింల ఐక్యత కోసం ఎంతగానో కృషి చేసిన మహోన్నత వ్యక్తి, విద్యావేత్త మౌలాన అబుల్ కలాం ఆజాద్ అని మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక పేర్కొన్నారు. భారత స్వతంత్ర సమరయోధుడు,విద్యావేత్త, భారతరత్న అవార్డు గ్రహీత అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం,పుర కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించిన వ్యక్తులలో ఇతను ఒక్కరు. 1940- 1946 వరకు కాంగ్రెస్ అధ్యక్షులుగా, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి... విద్యారంగంలో పలు సంస్కరణలకు ఆయన శ్రీకారం చుట్టారన్నారు . ప్రధానంగా ఐఐటీ, విశ్వ విద్యాలయాల స్థాపనకు ఎంతగానో కృషి చేశారు. ఆల్ -హిలాల్, ఆల్ -బలాగ్ పత్రికల ద్వారా స్వతంత్ర ఉద్యమాన్ని ఉర్దూలో నడిపించిన మహోన్నతమైన వ్యక్తి అజాద్ అని వివరించారు. ఆయన విద్యారంగంలో చేసిన పలు సేవలకు గాను... ఆధునిక భారత విద్యా వ్యవస్థ రూపకర్తలలో ఒకరిగా గుర్తించి, ఆయన మరణాంతరం భారతరత్న అవార్డును ప్రభుత్వం ప్రకటించిందనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ అధ్యక్షులు చంద్రపాల్, కౌన్సిలర్ మన్సూర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్, నాయకులు బొజ్జ పవన్, గోదల సాయి, సమీయుద్దీన్, అవారి శేఖర్, గాడి రమేష్, భవాని, లలిత, రాజేశ్వరి, ఓమర్, భరత్, దీపక్,దేవి సింగ్, నాగరాజు, కాజా, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి ఇష్టంతో చదివితేనే ఉత్తమ ఫలితాలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**వెల్దుర్తి,ఫిబ్రవరి,22 సిరి న్యూస్ ):** గ్రామీణ, వెనుకబడిన వర్గాల బాలికలకు నాణ్యమైన విద్యను అందిస్తూ, చదువుకు దూరమైన ఎంతోమంది జీవితాల్లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు వెలుగులు నింపుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ వెల్దుర్తి మండలం లో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్లోని నిత్యావసర సరుకులను, స్టోర్ రూంను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందజేయాలని. నిత్యావసర సరకులను సరఫరా చేసే ఏజెన్సీ వారు నాణ్యమైన వస్తువులను మాత్రమే అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థులకు ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని అన్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. విద్య బోధన, భోజన సదుపాయం ఇతర మౌలిక వసతులు ఎలా ఉన్నాయి? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వచ్చే బోర్డు పరీక్షల దృష్ట్యా విద్యార్థులందరూ 10 జీపీఏ సాధించేందుకు ఉపాధ్యాయులు సమగ్ర వ్యూహాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ అభివృద్ధికి అహరి) శలు కృషి చేస్తాం

- మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్ కర్ పద్మాబాయి నర్సింగ రావు
- వైస్ చైర్ పర్సన్ దంపతులకు మిత్రుల ఘన సన్మానం



**ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన కళ్యాణ్ కర్ పద్మాబాయి నర్సింగరావు దంపతులను ఆదివారం వారి మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ పద్మాబాయి నర్సింగరావు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు ఆశీస్సులతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలు, ముఖ్యంగా 17వ వార్డు ఓటర్ల దీవెనలతో భారీ మెజారిటీతో గెలిచినందుకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకంతో వైస్ చైర్ పర్సన్గా అవకాశం కల్పించిన మాజీ మంత్రి హరీష్రావుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా నిరంతరం పని చేస్తామని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి లోముందు వరుసన ఉంచే విధంగా పని చేస్తామని వివరించారు. ఈ సంతోషకరమైన సమయంలో తమను ప్రత్యేకంగా సన్మానించిన మిత్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు అమరేందర్ రావు, వెంకట్ రెడ్డి, రవి సురేందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

- ప్రభుత్వం నుంచి వచ్చేసబ్సిడీలపై రైతులకు ఏడిఎ బాబునాయక్ వివరణ
- ప్రొద్దుతిరుగుడు సాగు యాజమాన్య పద్ధతుల పై శాస్త్రవేత్త సరిత వివరణ



**ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** గజ్వేల్ మండలం దాతరపల్లి గ్రామంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయం పై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే దిలాల్పూర్ గ్రామంలో జాతీయ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ - ఆయిల్ సీడ్స్ పథకం 26 ద్వారా యాసంగి ప్రొద్దుతిరుగుడు పంట సాగు చేసిన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఏడిఎ గజ్వేల్ బా నాయక్ ఈ కార్యక్రమంల యొక్క ముఖ్య ఉద్దేశం, ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలను రైతులకు వివరించడం జరిగింది. ఏఆర్ఎస్ శాస్త్రవేత్త సరిత ప్రకృతి వ్యవసాయం అవశ్యకతతో పాటు యాసంగి పొద్దుతిరుగుడు పంటలో మేలైన యాజమాన్య పద్ధతులు, చీడ పీ చర్యలను రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో నాగరాజు, దాతర్ పల్లి గ్రామ సర్పంచ్ దివ్య రాజకుమార్, దిలాల్ ప సర్పంచ్ వెంకట్ రెడ్డి ఏఈఓలు మాధవి, ప్రియాంక గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రధాన పట్టణాలకు దీటుగా రూపుదిద్దుకుంటున్న గజ్వేల్

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



**ఫిబ్రవరి 22 (సిరి న్యూస్):** దివంగత వైయస్సార్ కృషి ఫలితంగా రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలకు దీటుగా గజ్వేల్ ప్రాంతం రూపుదిద్దుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి ఫలితంగా తూప్రాన్, ములుగు ప్రాంతాలు పరిశ్రమల స్థాపనకు కేంద్ర బిందువుగా మారగా, మారుతున్న పరిస్థితుల్లో గజ్వేల్, వర్గల్ మండలాల్లో పరిశ్రమలు విస్తరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా జంట నగరాలకు సమీపంలో ఉండడం కలిసి వస్తుండగా, రైల్వే లైన్, నూతన రోడ్ల నిర్మాణం వంటి వసతులు కలిసి వస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు తమ వాణిజ్య వ్యాపార విపణిలు ప్రారంభించగా, త్వరలోనే ఊహించని అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. అయితే ప్రభుత్వం హైదరాబాద్ పరిసర ప్రాంతాలలోని పరిశ్రమలను తరలిస్తుండడంతో గజ్వేల్ ప్రాంతానికి కలిసి వచ్చే అంశంగా మారిందని, దీంతో నిరుద్యోగ యువతకు చక్కటి ఉపాధి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నట్లు వివరించారు. గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, మహమ్మద్ షరీఫ్, గజ్వేల్ నర్సింలు, మామిడి సురేష్ గౌడ్,పూదరి రాజలింగం, సంతోష్, అనిల్,రామరాజు పాల్గొన్నారు.

# పద్మశాలి కౌన్సిలర్లకు సన్మానం



**సదాశివపేట, ఫిబ్రవరి 22, (సిరి న్యూస్)** సదాశివపేటలోనిచేనేత సహకార సంఘం భవనం నందు నూతనంగా ఎన్నుకోబడిన పద్మశాలి కౌన్సిలర్లను సన్మానించడం జరిగింది. 26వ వార్డు అపర్ణ శివరాజు పాటిల్ లింగాయత్.పద్మశాలి కౌన్సిలర్లుఒకటవ వార్డు న్యాలం అర్జున్ ఫణి కృష్ణ, నాగుల మానెమ్మ రాములు,

వైద్యం ప్రియాంక పవన్ కుమార్, బిట్ల నికిత ప్రేమ్ కుమార్ కౌన్సిలర్లకు సన్మానం చేయడం జరిగింది. పద్మశాలి పెద్దలను పద్మశాలి సేవా సమాజం అధ్యక్షుడు మేకల జనార్దన్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింతా ఆనంద్ కుమార్,పాత కేరి అధ్యక్షుడు చిల్వేరి రవి, కార్యదర్శి కొంగరి ప్రభు, కోస్గి నర్సింలు. గొల్ల కేరి అధ్యక్షుడు గుజ్జరి ఆంజనేయులు, కార్యదర్శి మధునాల నర్సింలు, హాట్కరి పేట అధ్యక్షుడు అడ్డగట్ల మనోహర్, కార్యదర్శి ఎన్నం మల్లేశం, లోపలి కోట అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ, కార్యదర్శి విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వనాథం, చికుర్తి అంబయ్య, గాజుల కృష్ణ, భీమనపల్లి నర్సింలు, చిలువరి మల్లేష్, సోమశంకర్, మధునాల నర్సింహులు, మేనేజర్ చిలువరి వెంకటేశం, గోనె శంకర్, కృష్ణ, నాగుల విజయకుమార్, సగం రాములు, శ్రీనివాస్ కోట రవీందర్, విశ్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు నిమ్మాయిల మల్లేశం, చింతా జనార్ధన్, పద్మా మాణిక్యం, వైద్యం శ్రీశైలం, ప్రభాకర్ శ్రీనివాస్, మల్లేశం, నర్సింలు, రుమాల కృష్ణ, చింత ఆదర్శ కుమార్, నాగారం రాము, పండాల జగన్నాథం, చింతశేఖర్, నాగారం శివశంకర్ తదితర సభ్యులు హాజరై ఘనంగా సన్మానించడం జరిగింది.

## శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



**సదాశివపేట. ఫిబ్రవరి 22. (సిరిన్యూస్)** సదాశివపేట పట్టణంలోని తుల్ జ్జాసింఘ్ భాగ్ ప్రాంగణంలో ఉన్నటువంటి అతిపురాతణమైన మల్లిఖార్జునస్వామి కళ్యాణ మహోత్సవం (1983-84)ఎస్ఎస్సి బ్యాచ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాష్ట కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథులుగా హాజరై శివ పార్వతుల కళ్యాణవేడుకల్లో పాల్గొని శివ పార్వతులను దర్శించుకున్నారు.తదుపరి అర్చకులమంత్రోచారణతో పులిమామిడి మమత రాజు దంపతులకు పూర్వ విద్యార్థుల బృందం వారందరూ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ఆలయం తరపున మేమెంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనివాసులు స్వరూప, మాధవి, శశికళ ఆలయ కమిటీ సభ్యులు గంటశివన్న ఈశ్వరమ్మ, కనిగిరి శంకర్ అనురాధ, యాదగిరి రాధ, మాణిక్ ప్రభు మీనా, రమేష్ అపర్ణ, చిన్నపటేల్, పృథ్వీరాజ్, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, రాము, ఆంజనేయులు, అఖిల్, సోమ శంకర్ మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నరకప్రాయంగా రహదారులు..!

- పునర్నిర్మాణం మరచిన పాలకులు, అధికారులు



**ఝూరసంఘం మండలం(సిరిన్యూస్):** ఝూరాసంఘం మండలం నుండి పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా కంకర తేలి అధ్వనంగా మారిపోయాయి. సిద్ధాపూర్, కక్కర్వాడ, జీర్లపల్లి, చీలపల్లి, మేదపల్లి గ్రామాలకు వెళ్లే దారులన్నీ కంకర తెలండంతో అ రోడ్ల గుండా ప్రయాణం చేయడం ఒక సాహసమే అని చెప్పుకోవచ్చు. ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దర్శనార్థం కర్ణాటక, మహారాష్ట్ర లనుండి వేయిల సంఖ్యలో భక్తులు వస్తూ పోతుంటారు కానీ శివరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకొని అక్కడకడా మరమ్మతులు చేయడం తప్ప రోడ్లు పునరనిర్మాణం అనేది మరిచిపోయారు. ప్రభత్వాలు మారిన రవాణా వ్యవస్థ మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. గతం లో ఒక గర్భవతి ని తండా గుండా ప్రభుత్వఆసుపత్రి కి తరలించే సమయంలో దారి మధ్యలోనే నొప్పులు రావడం సుఖ ప్రసవంతో తల్లి బిడ్డ క్షేమంగా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకోవడం జరిగింది. కాబట్టి రవాణా వ్యవస్థ బాగుంటే గ్రామాల అభివృద్ధి జరుగుతుంది కాబట్టి ఇకనైన ప్రభుత్వాలు చిన్న చిన్న గ్రామాలకు వెళ్లే రవాణా వ్యవస్థను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

- ఆటలు ఆడాల్సింది ఫోన్లో కాదు, క్రికెట్ గ్రౌండ్లో
- బీఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్



**సదాశివపేట. ఫిబ్రవరి 22. (సిరిన్యూస్)** శ్రీకృష్ణ నగర్ కాలనీ లోని త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు క్రికెట్ పోటీలు ఆదివారం నిర్వహించడం జరిగింది. యువత మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, ఆటలు జీవితంలో ఒక భాగం చేసుకోవాలనే ఉద్దేశంతో క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయులు నియమించాలని కోరారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు క్రికెట్ బ్యాటును, వికెట్లను అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు స్థానిక బిఆర్ఎస్ నాయకుడు నాగుల విజయ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అనిల్, ఉషు కోచ్ ముజీబ్ ,మన్సూర్ , నిర్వాహకులు మహేష్, బన్నీ, రాజు ,నవీన్ ,వెంకట్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దైవానుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**జిన్నారం పిబ్రవరి 22 (సిరి న్యూస్):** జిన్నారం మున్సిపల్ పరిధిలోని తాంబేలు గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ జీవన జ్యోతిర్లింగ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. నూతనంగా నిర్మిస్తున్న దేవాలయ అభివృద్ధి కోసం చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రూ.1,51,000/- (ఒక లక్ష యాభై ఒక వేల రూపాయలు) విరాళంగా దేవాలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవానుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని, సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, సహా స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

